**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 04.07.2026** **సమయం: 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం రాజస్థాన్ లోని జోధ్‌పూర్ విమానాశ్రయంలో 480 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు.
2. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు సహకార్ సే సమృద్ధి అనే స్ఫూర్తి ఊతమిస్తుందని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు.
3. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు.
4. పురుషుల క్రికెట్‌లో, భారత్- ఇంగ్లాండ్ మధ్య రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఈరోజు మాంచెస్టర్‌లో జరగనుంది.

.............................................................................................

**PM - JODHPUR AIRPORT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు రాజస్థాన్ లోని జోధ్‌పూర్ విమానాశ్రయంలో 480 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. 23 వేల చదరపు మీటర్ల ప్రాంతంలో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్టు ఏటా 20 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుంది. సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు ఆధునిక ప్రయాణ సదుపాయాలతో ఈ టర్మినల్ ను రూపొందించారు. రాజస్థాన్ రాజరిక వారసత్వ ప్రేరణతో ఈ నిర్మాణం చేపట్టారు. జోధ్ పూర్ విమానాశ్రయంలో ఈ కొత్త టర్మినల్ భవన ప్రారంభోత్సవం ఆ

ప్రాంతంలో పర్యాటకం, వాణిజ్యం, ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడుతుంది. విమానాయాన రంగానికి ఊతమిస్తూ, ప్రాంతీయ అనుసంధానం పై ప్రత్యకంగా దృష్టి సారించే అత్యాధునిక "ఉడాన్" పథకాన్ని కూడా జోధ్ పూర్ లో ప్రారంభించారు. దేశ పౌర విమానాయన రంగంలో, ఈ పథకం 'ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్' దార్శనికతను సహకారం చేయడంలో ముఖ్య భూమిక పోషించనుంది. వచ్చే పదేళ్ళలో 28 వేల 840 కోట్ల రూపాయల కేటాయింపుతో  ఏవియేషన్ ఆధారిత అభివృద్ధిని వేగవంతం చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. అలాగే ప్రధానమంత్రి రాజస్థాన్‌లోని బాల్హోత్రాలో సుమారు 1.06 లక్షల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు  ప్రారంభోత్సవాలు చేస్తారు. దేశ ఇంధన  పెట్రోకెమికల్ రంగంలో ఒక మైలురాయిగా నిలిచే, భారతదేశపు మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను బాలోత్రాలోని పచ్‌పద్రా వద్ద మోదీ దేశానికి అంకితం చేస్తారు..

.....NSD

**VP HM-COOPERATIVE DAY**

అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సిపి రాధా కృష్ణన్, కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా శుభాకాంక్షలు తెలిపారు. దేశ నాగరికత సంబంధాలతో ఏర్పడిన సహకార సంఘాలను ప్రోత్సహించడంలో రైతులు, మహిళలు,సూక్ష్మ,  చిన్న, పరిశ్రమల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడంలో, సమాజం బలోపేతంలో, సమ్మిళిత వృద్ధిని పెంపొందించడంలో సహకారం అనే భావన ఒక శక్తివంతమైన సూత్రంగా నిలుస్తుందని ఉపరాష్ట్రపతి సోషల్ మీడియా వేదికగా  పేర్కొన్నారు.  స్వాతంత్ర్యం పూర్వకాలం నుండి దేశనిర్మాణంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు 'సహకార్ సే  సమృద్ధి'  అనే స్ఫూర్తి ఊతమిస్తుందని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. భారతదేశ సంస్కృతి, సమిష్టి కృషి, స్వావలంబనకు సహకారం పునాది అని అమిత్ షా చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ సహకార రంగం

గణనీయంగా విస్తరించిందని అన్నారు. సహకార్ సే సమృద్ధి అని సంకల్పాన్ని బలోపేతం చేయడంలో సహకార విశ్వవిద్యాలయాలు, ఆధునిక శిక్షణా కేంద్రాలు దోహదపడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

.....NSD

**HOME MINISTRY - TERRORIST**

చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం UAPA కింద పాకిస్థాన్‌లో ఉన్న 23 మంది వ్యక్తులను ఉగ్రవాదులుగా కేంద్ర హోం శాఖ, ప్రకటించింది. వీరికి జైషే-మహమ్మద్, లష్కర్-ఏ-తైబా ఇతర సంస్థలతో సంబంధాలు ఉన్నాయని తెలిపింది. జమ్మూ కాశ్మీర్‌లో చొరబాటు, నియామకాలు, ఆయుధాల సరఫరా, దాడుల ప్రణాళిక వంటి వివిధ కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు గాను వీరిని ఉగ్రవాదులుగా నిర్ధారించారు. UAPA సవరణ..., కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల అధికారాలను విస్తరించడం ద్వారా భారతదేశ ఉగ్రవాద వ్యతిరేక చట్టపరమైన వ్యవస్థ మరింత బలోపితమైంది.

.....NSD

**PM-INDONESIA AUSTRALIA NEW ZEALAND VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం నుంచి ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో ఆరు రోజుల పాటు పర్యటిస్తారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి రుద్రేంద్ర టాండన్ ప్రధానమంత్రి పర్యటన వివరాలను వెల్లడించారు. మొదటి విడతగా ఈ నెల 6 నుంచి 8 వ తేదీ వరకు మోదీ ఇండోనేషియాలో పర్యటించి, జకార్తాతో పాటు చారిత్రక నగరమైన యోగ్యకర్తాలోని ప్రాంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత 8 నుంచి 10 వ తేదీ వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగే 3వ భారత్-ఆస్ట్రేలియా వార్షిక సదస్సులో పాల్గొంటారు. చివరిగా జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో పర్యటిస్తారు. కాగా, గత 40 ఏళ్లలో భారత ప్రధాని ఒకరు న్యూజిలాండ్‌ను సందర్శించడం ఇదే తొలిసారి.

.....NSD

**REV. VP PM -VIVEKANANDA**

స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. స్వామి వివేకానంద గొప్ప దేశభక్తుడు, తత్వవేత్త, ఆధ్యాత్మిక దార్శనికుడని సామాజిక మాధ్యమ పోస్టులో రాధాకృష్ణ అభివర్ణించారు. ఆత్మవిశ్వాసం, చైతన్యం ఆధ్యాత్మికతతో కూడిన వివేకానందుని ఆలోచనలు దేశ ప్రయాణానికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. వివేకానందుని ఆదర్శ విలువలు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో, నిబద్ధతతో దేశ నిర్మాణానికి తోడ్పడాలని స్ఫూర్తినిస్తాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. భారతదేశ సంస్కృతి, ఆధ్యాత్మికత, జాతీయ చైతన్యానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో వివేకానందుడు చేసిన కృషి సాటి లేనిదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వివేకానందుని మేధస్సు, స్ఫూర్తిదాయకమైన ఆలోచనలు లక్షలాది మంది యువతకు మార్గదర్శకంగా నిలిచి ప్రేరణ అందిస్తాయని మోదీ చెప్పారు. ఆయన ఆధ్యాత్మిక బోధనలు దేశం కొత్త శక్తితో ముందుకు సాగేందుకు వికసిత్ భారత్ లక్ష్య సాధనను సాధించేందుకు ప్రోత్సహిస్తా యని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

.....NSD

**MP-CEC VISIT**

భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు మధ్యప్రదేశ్ లో పర్యటిస్తారు. కాగా  ప్రధాన ఎన్నికల అధికారిగా జ్ఞానేష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మొదటిసారిగా ఈ రాష్ట్రాన్ని సందర్శించనున్నారు. ఈ పర్యటనలో ప్రధాన ఎన్నికల అధికారి ఇండోర్ చేరుకుని అక్కడ బూత్ స్థాయి అధికారుల సదస్సుకు హాజరవుతారు. ఇండోర్, ఉజ్జయిన్, దివస్, ధార్, కాండువా జిల్లాల నుండి దాదాపుగా 1500 మంది బూత్ స్థాయి అధికారులతో ఆయన నేరుగా సంభాషిస్తారు. తమ పర్యటనలో రెండవ రోజు జ్ఞానేష్ కుమార్ ఓంకారేశ్వర్ లో నర్మదా నదీ ఒడ్డున పూజలు నిర్వహించి చారిత్రాత్మక మహేశ్వర కోటను సందర్శిస్తారు. ..

...NSD

## VENEZUELA - PM PMODI

వెనిజులలో భూకంప బాధితులకు సకాలంలో మద్దతు సహాయం అందించినందుకు గాను, భారత ప్రభుత్వానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వెనిజులా విదేశాంగ మంత్రి ఇవాన్ గిల్ కృతజ్ఞతలు తెలిపారు. భూకంపం వల్ల ప్రభావితమైన వారికి చికిత్స అందించేందుకు ఆపరేషన్ అమిస్తాద్ లో భాగంగా ఏర్పాటు చేసిన భారత సైనిక క్షేత్ర స్థాయి ఆసుపత్రిని గిల్ ఈ రోజు సందర్శించారు. ఈ ఆసుపత్రి వెనిజులా ప్రజలకు నిరంతరాయంగా ఉచిత వైద్య సేవలను అందిస్తోంది. ఈ సందర్భంగా వెనిజులా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ... ఈ క్షేత్ర స్థాయి ఆసుపత్రిలో ప్రతిరోజు 400 మందికి పైగా రోగులకు చికిత్స అందుతోందని పేర్కొన్నారు.
కాగా గత నెల జున్ 24న 7.2, 7.5 తీవ్రత తో సంభవించిన భూకంపం సమయంలో వెనిజుల ప్రజలకు అండగా నిలిచేందుకు భారత్ “ఆపరేషన్ అమిస్తాద్” ను చేపట్టింది.

.....NSD

## VP SIR

ఓటర్ల జాబితాకు సంబంధించిన ప్రత్యేక సమగ్ర సవరణ SIR ప్రక్రియలో భాగంగా, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ రోజు పూర్తి వివరాలతో కూడిన ఎన్యుమరేషన్ Form ను సమర్పించారు. ఢిల్లీలో జరుగుతున్న ఓటర్ల జాబితా SIR ప్రక్రియలో భాగంగా, ఉపరాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ గణన ప్రక్రియకు ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల నమోదు అధికారి , బూత్ స్థాయి అధికారి సహకరించారని సోషల్ మీడియా వేదికగా ఉపరాష్ట్రపతి తెలిపారు.

.....NSD

## PM- PERU

పెరూ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన కైకో ఫుజిమోరికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. భారత్ పెరుతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉందని వివిధ రంగాలలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్

కట్టుబడి ఉందని సోషల్ మీడియా వేదికగా మోదీ పేర్కొన్నారు. ఫుజిమోరి పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షించిన ప్రధాన మంత్రి, భారత్-పెరూ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఆమెతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు.

.....NSD

**JAL SHAKTI-WATER AWARDS**

జల్ శక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా 7వ జాతీయ జల పురస్కారాలను ప్రారంభించింది. జల్ సమృద్ధి భారత్ అనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడంలో దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, జిల్లాలు, వ్యక్తులు ,సంస్థలు చేసిన విశేష కృషిని గుర్తించి, ప్రోత్సహించేందుకు ఈ పురస్కారాలను ప్రవేశపెట్టినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. దరఖాస్తులన్నింటినీ www.awards.gov.in అనే ఆన్‌లైన్ రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా సమర్పించవచ్చు. దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే నెల 28వ తేదీ చివరి తేదీ.

.....NSD

**MEN'S CRICKET**

పురుషుల క్రికెట్‌లో, భారత్, ఇంగ్లాండ్ మధ్య రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఈరోజు మాంచెస్టర్‌లో జరగనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఈ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ చెస్టర్-లె-స్ట్రీట్‌లో వర్షం కారణంగా రద్దయింది. మూడవ మ్యాచ్ జూలై 7వ తేదీన నాటింగ్‌హామ్‌లో జరుగుతుంది.

.....NSD

**DAY- IMD WEATHER**

దేశంలోని పలు రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ భారీ వర్ష సూచన జారీ చేసింది. ఈ రోజు గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ 'రెడ్ అలర్ట్' ప్రకటించింది.రానున్న 2 రోజుల్లో

తూర్పు రాజస్థాన్, మధ్యప్రదేశ్, కోస్తా కర్ణాటక, తెలంగాణలో, విదర్భలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

.....NSD

**FIFA**

ఫిఫా ప్రపంచ కప్‌లో, అమెరికాలోని కాన్సాస్ సిటీ స్టేడియంలో జరిగిన రౌండ్ ఆఫ్ 32 ఫైనల్ మ్యాచ్‌లో కొలంబియా, ఘనానాను 1-0 తేడాతో ఓడించి తదుపరి రౌండ్ కు చేరుకుంది. ఆట14వ నిమిషంలో జాన్ అరియాస్ గోల్ చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. రౌండ్ ఆఫ్ 16లో కొలంబియా స్విట్జర్లాండ్‌తో తలపడనుంది. అంతకుముందు, అమెరికాలోని ఆర్లింగ్టన్‌లో జరిగిన పెనాల్టీ షూటౌట్‌లో ఈజిప్ట్ ఆస్ట్రేలియాను 2-2 తేడాతో ఓడించి 16 వ రౌండ్ కు చేరుకుంది.

.....NSD

**GAURAV DP-I 04.07.2026**

**PM - JODHPUR AIRPORT**

Prime Minister Narendra Modi today inaugurated the New Terminal Building of Jodhpur Airport in Rajasthan. The project has been developed at a total cost of 480 crore rupees. Spread over an area of more than 23 thousand square metre, the new terminal building is designed to handle up to 20 lakh passengers annually. It is equipped with modern passenger amenities to ensure a seamless and comfortable travel experience. Architecturally inspired by Rajasthan's royal heritage, the terminal seamlessly blends traditional elements such as arches and jharokhas with contemporary design. The inauguration of the new terminal building at Jodhpur Airport will provide a significant boost to tourism, trade, and employment generation in the region.

In a major boost to the aviation sector, with a particular focus on

regional connectivity, Mr Modi also launched the Modified UDAN Scheme in Jodhpur. This marks a significant leap forward in country's civil aviation landscape and will further advance the vision of Ude Desh ka Aam Nagrik. With an allocation of 28 thousand 840 crore rupees over the next ten years, the scheme aims to accelerate the next phase of aviation-led development. It focuses on multiple strategic components designed to ensure comprehensive and sustainable connectivity.

**<><>DIPENDRA/1121**

**GAURAV** **DP-I**

**04.07.2026**

**REV. VP PM -VIVEKANANDA**

Vice President C P Radhakrishnan **and Prime Minister Narendra Modi have** paid tributes to Swami Vivekananda on his death anniversary today. In a social media post, Mr Radhakrishnan described Swami Vivekananda as a great patriot, philosopher, and spiritual visionary. He said that Swami Vivekananda rekindled India's civilisational consciousness and carried the timeless wisdom of the country to the world.

The Vice President said that Swami Vivekananda's vision of a confident, enlightened, and compassionate India continues to guide the nation's journey. He expressed hope that Swami Vivekananda's ideals would inspire everyone to serve with dedication, uphold the highest standards of character, and remain steadfast in their commitment to nation-building.

**The Prime Minister said that Swami Vivekananda’s contribution to bringing global recognition to India’s culture, spirituality, and national consciousness is unparalleled. Mr Modi**

**said that Swami Vivekananda's intellect and inspiring ideas continue to guide and motivate millions of young people. He added that Swami Vivekananda's spiritual teachings will continue to provide the nation with renewed energy and direction in achieving the vision of a Viksit Bharat.**

**SAKLEN/1001HRS**

**GAURAV DP-I 04.07.2026**

**VP-SIR**

Vice President C P Radhakrishnan today submitted the duly filled enumeration form under the Special Intensive Revision (SIR) enumeration process of the electoral roll. In a social media post, the Vice President shared that the Chief Electoral Officer of Delhi, along with District Election Officer, Electoral Registration Officer and Booth Level Officer facilitated the enumeration process at the Uprashtrapati Bhawan as part of the ongoing SIR of the electoral roll in Delhi.

**SAKLEN/1141 HRS**

**SWATI MP-I 04.07.2026**

**PM-INDONESIA AUS-NZ VISIT**

Prime Minister Narendra Modi will be on a six-day visit to Indonesia, Australia and New Zealand from Monday. Briefing media in New Delhi, Secretary (East) in Ministry of External Affairs Rudrendra Tandon informed that Mr Modi will be in Indonesia from 6th to 8th of this month. This will be Prime Minister's fourth visit to Indonesia and his first bilateral visit since the elevation of India-Indonesia ties to the level of Comprehensive Strategic

Partnership in May 2018. During the visit, Prime Minister will hold bilateral discussions with Indonesian President Prabowo Subianto and review the progress made in the partnership. His main engagements will be in Jakarta, but the Prime Minister will also visit a cultural and historic city Yogyakarta. In Jakarta, Prime Minister will address a large gathering of the Indian Diaspora.

Secretary (East) said, in Yogyakarta, Mr Modi will go to the Prambanan Temple complex. He said, India and Indonesia will be collaborating on the conservation work there. He said, the visit of the Prime Minister to Indonesia will very much be a continuation of the discussions on various bilateral tracks of cooperation that began when President Prabowo visited India as the Guest of Honour for the 2025 Republic Day celebrations. The Secretary (East) said, Indonesia has always played an important role in the security and stability of the Malacca Strait maritime zone. Mr Tandon said, this is a very important maritime zone for India, as it represents one of the country's most important sea lanes of communication. He said, it is significant not only for India as an Indian Ocean nation, but probably for the global economy as well.

The Secretary (East) said, the second leg of the visit will be to Australia from 8th to 10th of this month. He said, Mr Modi will reach Melbourne where he will participate in the third India-Australia Annual Summit with Australian Prime Minister Anthony Albanese. Mr Tandon said, the conversations will cover emerging areas of the bilateral relations, in particular the critical minerals, the cybersecurity domain, supply chain resilience, emerging technologies, and others. During his visit, Prime

Minister will also participate in the India-Australia CEOs Forum, where he will address a gathering of top business leaders from both countries. Prime Minister will also address a large gathering of the Indian Diaspora, who constitute a strong pillar of the India-Australia relationship.

On the third and last leg of his three nation visit, Mr Modi will be in New Zealand from 10th to 11th July. Mr Tandon said, Prime Minister Narendra Modi will hold talks with his New Zealand counterpart Christopher Luxon. Both leaders will review the entire gamut of the bilateral relationship, which has seen significant progress in the last two years, especially in the areas of trade and commerce and defence. The Secretary (East) said, the visit to New Zealand will be the first visit by the Indian Prime Minister in 40 years. Prime Minister will also interact with prominent business and sports personalities. In a reflection of the strong people-to-people ties that exist between India and New Zealand, the Prime Minister will address a large gathering of the Indian Diaspora during the visit.

<><><>

**CB/SUPARNA/ANUPAM/0800 HRS**

**GAURAV** **DP-I**

**04.07.2026**

**VP HM-COOPERATIVE DAY**

Vice President C P Radhakrishnan and Union Minister of Cooperation Amit Shah have extended their greetings on the occasion of the International Day of Cooperatives today. In a social media post, the Vice President said that, rooted in the country's civilisational ethos of Sahakar,

cooperatives have been a powerful force in empowering farmers, women, and small entrepreneurs, strengthening communities, and fostering inclusive growth. He said that from their beginnings in the pre-Independence era, cooperatives have evolved into a vital pillar of nation-building, embodying the spirit of Sahakar Se Samriddhi and contributing to the vision of Viksit Bharat @ 2047.

While, Mr Shah said that cooperation is the foundation of India's culture, collective strength, and self-reliance. He said that under the leadership of Prime Minister Narendra Modi, the cooperative sector has gained fresh momentum and expanded significantly. The Minister added that initiatives such as the Cooperative University, modern training centres, and the empowerment of cooperative institutions in emerging sectors are strengthening the resolve of Sahakar Se Samriddhi by empowering farmers, women, small entrepreneurs, and workers.

**SAKLEN/0945 HRS**

**SWATI::DIVYA MP-I 04.07.2026**

**MP-CEC VISIT**

Chief Election Commissioner of India Gyanesh Kumar will arrive in Madhya Pradesh today on a two-day visit. This will be his first visit to the state after assuming charge. On the first day, the Chief Election Commissioner will reach Indore, where he will attend a Booth Level Officer (BLO) conference. He will interact directly with more than 1,500 Booth Level Officers from Indore, Ujjain, Dewas, Dhar, and Khandwa districts. On the second day of the visit, Mr Kumar will visit the religious and historical sites of Omkareshwar and Maheshwar. He will offer prayers and perform

rituals on the banks of the Narmada at Omkareshwar, and later visit the historic Maheshwar Fort. <><><>

**ABHINAV GOEL/ BHOPAL/MAIL/0650 HRS.**

Gujarat Anti-Terrorist Squad (ATS) has arrested eight people associated with the Pakistan-based banned terror outfit Jaish-e-Mohammed (JeM). They were arrested from various districts of Gujarat and Madhya Pradesh in simultaneous operations yesterday.

According to the Gujarat ATS, the accused were in touch with Pakistani handlers and actively working on behalf of JeM to set up an active network in the state of Gujarat to further its terror activities.

**GAURAV DP-I 04.07.2026**

**VENEZUELA - PM PMODI**

Venezuela's Foreign Minister Yvan Gil has expressed gratitude to the Government of India and Prime Minister Narendra Modi for their timely support and assistance in helping the victims of the devastating earthquake. Mr Gil today visited Indian military field hospital established under Operation Amistad for providing treatment to those affected by the earthquakes. It is providing free round-the-clock medical services to people of Venezuela. Speaking on the occasion, Venezuela's Foreign Minister said that more than 400 people are treated daily at this field hospital.

India has launched Operation Amistad to support Venezuela following devastating twin earthquakes of magnitudes 7.2 and 7.5 on 24th June that caused widespread destruction. India has deployed a specialised Indian Army medical contingent to earthquake-hit Venezuela.

**<><>DIPENDRA/1121**

**GAURAV DP-I 04.07.2026**

**PM- PERU**

Prime Minister Narendra Modi has congratulated Keiko Fujimori on her victory in the Peruvian Presidential elections. In a social media post, Mr Modi said that India deeply values its close friendship with Peru and remains committed to strengthening bilateral partnership between the two nations across diverse sectors. The Prime Minister wished Ms Fujimori a successful tenure and said he looks forward to working closely with her to further deepen the relationship between India and Peru.

**SHIVANG/1123 HRS**

**GAURAV KUMAR DP-II 04.07.2026**

**DAY FIFA WORLD CUP**

In the FIFA World Cup, Colombia defeated Ghana 1-0 in the final Round of 32 match at Kansas City Stadium in the US to book their place in the next round. Jhon Arias scored the winner in the 14th minute with a close-range finish. Colombia will now face Switzerland in the Round of 16.

Earlier, defending champions Argentina defeated Cabo Verde 3-2 after extra time in a thrilling Round of 32 clash to set up a Round of 16 meeting with Egypt. Lionel Messi gave Argentina the lead in the 29th minute with his seventh goal of the tournament and the 20th World Cup goal of his career. Cabo Verde fought back twice through Deroy Duarte and Sidny Lopes Cabral before an own goal by Diney Borges in the 111th minute sealed Argentina's victory.

In another match, Egypt advanced to the Round of 16 after defeating Australia 4-2 in a penalty shootout following a 1-1 draw after regulation

and extra time.

**<><><>MANIK/NET/0943 HRS**

**GAURAV DP-I 04.07.2026**

**HOME MINISTRY - TERRORIST**

The Union Home Ministry has designated 23 individuals based in Pakistan, as terrorists under the Unlawful Activities (Prevention) Act - UAPA. They were linked to Jaish-e-Mohammad, Lashkar-e-Taiba and other organisations. These individuals were designated as terrorists for their involvement in various activities, including infiltration, recruitment, the supply of arms and planning attacks in Jammu and Kashmir. This will allow agencies such as the National Investigation Agency to block their finances, impose embargo on arms sales, and seize their assets.

UAPA Amendment has strengthened India’s anti-terror legal framework by expanding the powers of the Central Government and investigative agencies. It is notified on 14 August 2019. The amendment empowered the Central Government to designate individuals not merely organisations as terrorists under the Act. Since the amendment came into force, the Government has designated 80 individuals as terrorists.

**<><>DIPENDRA/1207**

**SWATI MP-I 04.07.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red colour warning for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over Gujarat, Konkan, Goa, Madhya Maharashtra, West Madhya

Pradesh and Odisha for today. Heavy to very heavy rainfall conditions are expected over East Rajasthan, East Madhya Pradesh, Coastal Karnataka, Telangana and Vidarbha for next two days. The weather agency predicted heavy rainfall conditions over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura, Gangetic West Bengal, Chhattisgarh, Uttarakhand, Himachal Pradesh, Marathwada, West Rajasthan and southern parts of the country today.

Meanwhile, in Delhi the sky is likely to remain cloudy with a possibility of light rain today. The IMD has forecast tomorrow's maximum temperature will hover around 34 to 36 degrees Celsius and minimum temperature will be around 26 to 28 degrees. <><>

**SAKLEN/0649 HRS**